నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | 3

### దివాకర్‌రావు తెల్ల పేపర్ లాంటోడు

నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవలో తరించే వ్యక్తి దివాకరన్న. ఆయన తెల్ల పేపర్ లాంటోడు. ఆయన రూపాయి లంచం ఎరుగడు. గరీబోళ్ల ఇంట్ల పెండ్లైనా వస్తడు, 21 దినమున్న వస్తడు, ఆపదకు వస్తడు, సంపతికి వస్తడు.. పొద్దంతా మంచిర్యాల లోనే ఉంటడు. దివాకరన్న ఎమ్మెల్యే కాకముందు ఏ ఇంట్లో ఉన్నడో ఇవాళ కూడా గాడనే ఉన్నడు. అలాంటి మంచి మనిషిని మనం కాపాడుకోవాలి. కానీ.. బ్యాంక్‌లను లూఠీ చేసినోళ్లు, గుండాయిజం చేసి ముంచినోళ్లు, రౌడీయిజం చేసినోళ్లు మళ్లా ఇటు ముఖాన వస్తున్నరు. అసోంటోళ్ల చేతికి మంచిర్యాల పోయిందే అనుకో లూట్‌మాప్ అయితది జాగ్రత్త. ప్రజలు తొందర పడొద్దు. **- మంత్రి హరీశ్ రావు**

### ఎదిగిన కొడుకులా.. ఎదిగిన నాయకుడు సుమన్..

యువ నాయకుడు చెన్నూర్‌కు ఒక కొత్త దశ, దిశను ఆవిష్కరిస్తున్న ఉద్యమనాయకుడు ఎమ్మెల్యే బాల్క సుమన్. లాఠీ దెబ్బలు తిన్నడు. జైలులో పడ్డడు. తెలంగాణ కోసం గట్టిగ కొట్లాడిండు. కేసీఆర్‌కు సుమన్ అంటే చాలా ఇష్టం. సుమన్ ఏది అడిగినా ముఖ్యమంత్రి కేసీఆర్ గానీ, కేటీఆర్ గానీ, నేను గానీ.. ఈ కేబినేట్‌లో ఉన్న ఎవ్వరైనా సరే.. మా చెన్నూర్‌కు ఇది కావాలని సుమన్ ఏది అడిగినా కాదనకుండా చేస్తారు. అలాంటి మంచి నాయకుడు సుమన్. ఇంట్లో ఎదిగిన కొడుకు ఉంటే ఆ తల్లిదండ్రులకు బాగా ధైర్యం ఉంటది. ఇవాళ మీ బాల్క సుమన్ కూడా ప్రతి ఇంట్లో తోబొట్టువుగా, ఒక కొడుకుగా, ఒక తమ్ముడిగా, ఒక అన్నగా మీ అందరికీ కొండంత ధైర్యాన్ని ఇస్తాడు. గతంలో ఉన్న నాయకులు హైదరాబాద్‌కు పోతే వాళ్లు చెన్నూర్‌ను మరచిపోతరు. కానీ చెన్నూర్‌లో ఉన్నా, హైదరాబాద్‌లో ఉన్నా.. ప్రతి రోజు అన్న ఫైల్ వచ్చిందే మా రోడ్లకు సంతకం పెట్టు, అన్నా మా చెన్నూర్‌కు అది కావాలి, ఇది కావాలని ప్రతి క్షణం మీ కోసం తండ్లాడే వ్యక్తి బాల్క సుమన్. అలాంటి సుమన్‌ను మళ్లీ మనం గెలిపించుకుంటే రేపు భవిష్యత్‌లో ఉన్నతమైన స్థానంలో ఉంటడు.

# పదికి పది గెలుస్తాం

**కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకని పరిస్థితి ఉంది..**



చెన్నూర్ రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్ రావు



మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన రోడ్డు షోకు తరలివచ్చిన అశేషజనం (డ్రోన్ చిత్రం)

చెన్నూర్ పట్టణంలోని రోడ్డు షోలో మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్

- మూడోసారి గెలిచేది కేసీఆర్.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం
- కార్యకర్తలు, రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం
- కష్టపడి పనిచేసి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అవ్వాలి
- మంచిర్యాలలో దివాకరన్నను, చెన్నూర్‌లో బాల్క సుమన్‌ను గెలిపించండి..
- మంచిర్యాలలోని పడ్తనపల్లి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు
- చెన్నూర్‌లో రూ.55 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

.. మధ్యపేజీలో



హాజీపూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్ రావు

**'పూర్వ ఆదిలాబాద్ జిల్లాలోని** పది అసెంబ్లీ స్థానాల్లో పక్కాగా విజయఢంకా మోగిస్తాం. ఇవాళ ఎవరు అవునన్నా.. కాదన్నా.. మళ్ల మూడోసారి గెలిచేది కేసీఆరే, మళ్లీ వచ్చే గవర్నమెంట్ బీఆర్ఎస్సే. చెన్నూర్‌లో తమ్ముడు బాల్క సుమన్, మంచిర్యాలలో దివాకరన్న గెలుపు తథ్యం. అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాలి..' అని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు ఉద్ఘాటించారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం హాజీపూర్ మండలంలోని రూ.85 కోట్ల పడ్తనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు, రూ.3 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు భూమిపూజ చేశారు. చెన్నూర్ పట్టణంలోని 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. సుమారు రూ.55 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షో, బహిరంగ సభల్లో ప్రసంగించారు. తెలంగాణను 2004-2014 దాకా కాంగ్రెస్ పాలించిందని, అభివృద్ధి చేసింది శూన్యమని, మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే అథోగతి కావాల్సి వసుందని పేర్కొన్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



చెన్నూర్ పట్టణంలో 50 పడకల దవాఖాన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్ రావు, విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్సీ దండె విఠల్



చెన్నూర్ పట్టణంలోని రోడ్డు షోలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న యువకులు